


# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,4 ఆగస్టు 2025

8 పేజీలు


## పార్టీ కోసం కష్టపడే

# కార్యకర్తలకు గుర్తింపు





**- ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి**
**- తెదేపా మండల అధ్యక్షునిగా అనంత మోహన్**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు మారుపేరని,పార్టీకోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు ఎప్పుడూ సరైన గుర్తింపు లభిస్తుందని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ మిరియాల శిరీషదేవి పేర్కొన్నారు. ఆదివారం రంపచోడవరం మండలకేంద్రంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈసమావేశం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ రంపచోడవరం తెదేపా మండల అధ్యక్షునిగా పెంటపాటిఅనంత మోహన్ ఏకగ్రీవంగా ఎన్నికకావడంపై అభినందనలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ బడుగు,బలహీన వర్గాలకు న్యాయం చేసే పార్టీ అని,అన్ని వర్గాలకు ప్రాధాన్యం ఇస్తూ, ప్రజలకు సేవ చేసే అవకాశాలు కల్పించేది తెలుగు దేశం పార్టీ మాత్రమే అనిఎమ్మెల్యేఅన్నారు. సంస్థాగత ఎన్నికలలో మండల పార్టీ అధ్యక్షునిగా పెంటపాటి అనంత మోహన్ ను బూత్, క్లస్టర్, గ్రామ స్థాయి నాయకులు ఏకగ్రీవంగా ఎన్నిక చేశారనిపార్టీ పరిశీలకులు తెలిపారు. కార్యకర్తలుఅంకితభావంతో పనిచేయాలని సూచించారు.అంతేగాక నూతనఅధ్యక్షుడిని అభినందిస్తూ, పార్టీకి మరింత సేవ చేయాలని అందరూ సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని గ్రామ స్థాయి నుంచి బలోపేతంచేసే

- తరువాయి 2లో..









# సామర్లకోటలో దారుణం..

## -తల్లి ఇద్దరు చిన్నారులు దారుణ హత్య

**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** తల్లి, ఇద్దరు ఆడపిల్లలను తలలపై బలమైన ఆయుధంతో కొట్టి గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. మృతులు ములపర్తి మాధురి (26) మృతురాలు కుమార్తెలు నిస్సి (8)ప్రైజీ (6)ఈ దారుణ సంఘటనతో సామర్లకోట పట్టణం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. అత్యంత కిరాతకంగా చిన్న పిల్లలను చంపడం దారుణం అని పలువురు కంటతడి పెట్టారు. వివరాల్లోకి వెళితే ములపర్తి ధనుప్రసాద్ మృతురాలి భర్త శనివారం రాత్రిడ్యూటీ ముగించుకుని ఆదివారం ఉదయం ఇంటికి వెళ్లి తలుపు కొట్టినా తెరవకపోవడంతో తలుపులు బద్దలు కొట్టి చూస్తే తన భార్య ఇద్దరు పిల్లలు రక్తపు మడుగులో చనిపోయి ఉన్నట్టు గుర్తించి ఇరుగుపొరుగు వారితో గగ్గులు పెట్టాడు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన సంఘటన స్థలముకు పోలీసులు చేరుకుని జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు జిల్లా ఎస్పీ బిందు మాధవ్ సంఘటన స్థలానికి చేరుకుని సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు.అనంతరం ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ క్లూస్ టీం డాగ్స్ స్క్వాడ్ వచ్చాయని ఆధారాలు సేకరిస్తున్నామని దర్యాప్తు జరుగుతుందని తెలియజేశారు.మృతుల బాడీలను పెద్దాపురం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. భర్త మలవర్తి ధనుప్రసాద్ వద్ద వివరాలు పోలీసులు సేకరిస్తున్నారు. మూడు హత్యకేసులువెనక ఎవరున్నారనేది దర్యాప్తులో తేలుస్తా మని నిందితులపై కఠినచర్యలు తీసుకుంటామని పోలీసు లు అన్నారు. స్థానిక ప్రజలు అత్యంత దారుణానికి ఒడిగట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.

# కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్లలో డిఆర్ఎమ్ తనిఖీలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విజయవాడ రైల్వే డివిజన్ డిఆర్ఎమ్ మోహిత్ సోనాకియా కాకినాడ రైల్-పోర్ట్ మౌలిక సదుపాయాల సమగ్ర తనిఖీని నిర్వహించారు.భద్రత, సరుకు రవాణా సామర్థ్యం మరియు సిబ్బంది సంక్షేమంపై దృష్టి సారించాలని రైల్వే అధికారులను ఆదేశించారు.

దక్షిణ మధ్య రైల్వేలోని విజయవాడ డివిజన్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) మోహిత్ సోనాకియా ఆదివారం కాకినాడ ప్రాంతంలోని కీలకమైన రైల్వే మౌలిక సదుపాయాలను విస్తృతంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీ కాకినాడ టౌన్ స్టేషన్, కాకినాడ పోర్ట్ స్టేషన్ మరియుకాకినాడ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ (కెఎస్‌పిఎల్) లలో విస్తరించి, సరుకు రవాణా నిర్వహణ, భద్రతా సంసిద్ధత మరియు సిబ్బంది సౌకర్యాలను పరిశీలించారు.కాకినాడ ఇంటర్మీడియట్ ఓవర్‌హాల్ (ఐవోహెచ్) షెడ్ పరిశీలించి అక్కడనిర్వహణసిబ్బందితో సంభాషించారు. కోచ్‌సర్వీసింగ్ కార్యకలాపాలలో భద్రతా సమ్మతిని పరిశీలించారు. రైలు కార్యకలాపాలు మరియు ప్రయాణీకుల భద్రతను నిర్ధారించడంలో బ్యాకెండ్ జట్లు పోషించే కీలక పాత్రను ఆయన నొక్కి చెప్పారు. ప్రయాణీకుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కాకినాడలోని రన్నింగ్ రూమ్‌తనిఖీ చేసి ఆపరేటింగ్ సిబ్బందికి విశ్రాంతి మరియు రిఫ్రెష్‌మెంట్ సౌకర్యాలను సమీక్షించారు. సిబ్బంది సంక్షేమం డివిజన్‌కు అత్యంత ప్రాధాన్యతగా ఉందని

- తరువాయి 2లో..

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి

# దేవస్థానం వద్ద మహాన్నదానం

**- పాల్గొన్న ఎమ్మెల్యే రాజప్ప, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల బాబు**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద ఆషాఢ మాస జాతర మహోత్సవాల ముగింపు సందర్భంగా ప్రతీ సంవత్సరం నిర్వహించే అన్నదాన కార్యక్రమం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయ లక్ష్మీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈఅన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా,పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, డిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు), పెద్దాపురం మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజా సూరిబాబురాజులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. దీనికి ముందుగాశ్రీశ్రీమరిడమ్మ అమ్మ వారిని వారు దర్శించుకున్నారు.

అన్నదాన కార్యక్రమంలో పెద్దాపురం పట్టణం నుండే కాకుండా చుట్టుప్రక్కల పరిసర ప్రాంతాల నుండి వేలాది సంఖ్యలో ప్రజలు, భక్తులు, పాల్గొని అన్నప్రసాదంస్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి,శంకర శాస్త్రి, ఆసాదుల రాయ రామచంద్రప్రసాద్ (నాని),రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు,లోవ,శివ తదితరులు పాల్గొన్నారు.

## కాకినాడ కింగ్స్ టీంకు టిడిపి జిల్లా అధ్యక్షులు

## జ్యోతుల నవీన్ కుమార్ ఘనస్వాగతం

**జగ్గంపేట, మేజర్‌న్యూస్ :** విశాఖపట్నంలో నిర్వహించనున్న ఆంధ్ర ప్రీమియర్ లీగ్ పోటీలలో కాకినాడ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కాకినాడ కింగ్స్ టీంకు ఆదివారం సాయంత్రం జగ్గంపేటలో టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. టీం కెప్టెన్ భరత్ ఆధ్వర్యంలో వారి యొక్క టీం సభ్యులు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసేందుకు

- తరువాయి 2లో..



# గిరిజన ఎమ్మెల్యేను కాబట్టే అసత్యాలు ప్రచారం చేస్తున్నారా?

– త్వరలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు నివేదిక

: ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** గిరిజనులు నీతి నిజాయితీలకు మారుపేరుగా జీవిస్తారు.గిరిజనుడైన తాను రాజకీయాల్లోకి వచ్చి శాసనసభ్యునిగా నిలవగల సత్తా ఉండటంతో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తనకు రాజకీయ ప్రవేశం కల్పించి ప్రజా మద్దతుతో ఎమ్మెల్యేగా గెలిపించారు. అయితే తన గెలుపును జీర్ణించుకోలేని కొంతమంది కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని శాసనసభ్యులుగా ఎన్నడు అవినీతికి పాల్పడలేదని కావాలనే కొందరు తనపై రాజకీయ కుట్రలు చేస్తున్నారని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇటీవల సోషల్ మీడియాలో తనపై వచ్చిన ఆరోపణలపై ఒక వ్యక్తి కటకటాల పాలయ్యారని గుర్తు చేశారు. అటువంటి వ్యక్తి ప్రసరించిన కథనాలలో చేసిన మొదటి ఆరోపణ 100 కోట్ల రూపాయలు ఆర్జించానని ప్రచారం చేశాడు.ఆ విషయాన్ని ఇద్దరు సీనియర్ నాయకులు చర్చించుకున్నారని పేర్కొన్నారు.వారు చర్చించుకున్న మాటలను వక్రీకరించి కొన్ని మీడియా సంస్థలు పైశాచిక ఆనందాన్ని పొందుతూ ప్రసారం చేశాయని ఆరోపించారు.ఇద్దరు నాయకులు మాట్లాడుకున్న మాటలను వక్రీకరించిన మీడియా సంస్థలపైన న్యాయస్థానంలో కేసు వేస్తానని అన్నారు. తన రాజకీయ ఎదుగుదల చూసి ఓర్వలేని రాజకీయ నాయకులు అవినీతి బురద చల్లడానికి ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. గిరిజనుడునైన తాను ఎన్నడూ అవినీతికి పాల్పడలేదని పాల్పడబోను అని స్పష్టం చేశారు. పోలవరం నియోజకవర్గం వంటి గిరిజన ప్రాంతంలో శాసనసభ్యునిగా ఉన్న నాపై ఏడాదిలో 100 కోట్ల రూపాయలు సంపాది ంచానని చేసిన ఆరోపణలపై ఎటువంటి విచారణకైనా సంసిద్ధంగా ఉన్నానని అన్నారు. తనపై జరుగుతున్న అసత్య ప్రచారంపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు నివేదిక సమర్పిస్తానని తెలిపారు.

# కూటమి పాలనపై ప్రభుత్వ సలహాదారి ఎంఏ షరీఫ్ ఆరా



**నరసాపురం,మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన దగ్గర నుండి పాలన ఎలా ఉంది, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా? తదితర విషయాలపై ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్ ఆరా తీశారు. ఆదివారం పట్టణంలోని 28వ వార్డులో 'సుపరిపాలన తొలి అడుగు' కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరి రామరాజుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డ్‌లోని ప్రజలతో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలు జరుపుతున్నామని, సూపర్ సిక్స్ పథకాలు ఇప్పటికే పూర్తి చేశామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు,రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటి కన్వీనర్ మాజీ ఏఎంసీ చైర్మెన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, ఉల్లంపర్తి సత్యన్నారాయణ,జల్లు నాగేశ్వరరావు, తిరుమాని హేమంత్, దేశెట్టి సత్యన్నారాయణ, దొంగ పద్మారావు,వెలగన రామకృష్ణ,నాగిడి రాంబాబు,తదితరు పాల్గొన్నారు.

# వైసీపీ పాలనలో మంత్రి నిమ్మలపై దాడి వెనుక కుట్ర



– అసత్య కథనాలపై టీడీపీ నేతల ఫైర్

**పాలకొల్లు,మేజర్ న్యూస్:** గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో పాలకొల్లు టిడ్కో గృహాల వద్ద మంత్రి నిమ్మల రామానాయుడుపై జరిగిన దాడి వెనుక వైసీపీ నాయకుల కుట్ర ఉందని టీడీపీ నాయకులు ఆరోపించారు. ఈ దాడిని కప్పిపుచ్చుకోవడానికి 'సాక్షి' పత్రిక అసత్య కథనాలు రాస్తోందని వారు తీవ్రంగా విమర్శించారు.వ్యవసాయ మార్కెట్ కమిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్,టీడీపీ నాయకులు పెచ్చేట్టి బాబు,గండేటి వెంకటేశ్వరరావు, పాముల రజిని కుమార్, మామిడిశెట్టి పెద్దిరాజు,గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, బోనం నాని తదితరులు మాట్లాడారు.వ్యవసాయ మార్కెటింగ్ చైర్మన్ కోడి విజయభాస్కర్ మాట్లాడుతూ 2022లో టిడ్కో గృహాల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ ప్రకారం అప్పటి స్థానిక ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు,ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ లు వేదిక ఎక్కుతుండగా, వైఎస్సార్సీపీ శ్రేణులు ఉద్దేశపూర్వకంగా అడ్డుకొని దాడికి పాల్పడ్డారన్నారు. మారణాయుధాలను సైతం ఉపయోగించి రామానాయుడును హత్య చేసేందుకు ప్రయత్నించారని ఆరోపించారు. నిబంధనలు ఉల్లంఘించిన వైఎస్సార్సీపీ నేతలు ప్రోటోకాల్ ప్రకారం వేదికపై ఉండాల్సిన అధికార ప్రతినిధులపై దాడి చేసి, ఎటువంటి ప్రోటోకాల్ లేని వారు వేదికపై ఎందుకు ఉన్నారని టీడీపీ నేతలు ప్రశ్నించారు.

**– క్రికెట్ బెట్టింగ్ రాకెట్‌పై ఎందుకు రాయలేదు ? –**

ఆ పత్రిక నిజాలు రాయాలనుకుంటే రాజకీయ ముసుగులో వైఎస్సార్సీపీ నాయకుడు యడ్ల తాతాజీ, అతని సోదరుడు నాగేశ్వరరావు తదితరులు కలిసి కోట్ల రూపాయల క్రికెట్ బుకీ బాగోతం గురించి ఎందుకు రాయలేదని టీడీపీ నేతలు ప్రశ్నించారు. పాలకొల్లు పోలీసుల శాఖ ఈ రాకెట్‌ను రట్టు చేసిన విషయం అందరికీ తెలిసిందేనని వారు గుర్తు చేశారు. ఆ సమయంలో నగదు తో పాటు లాప్ టాప్,సెల్ ఫోన్లు , కార్లు వంటివి స్వాధీనపరచుకున్నారు. విశాఖపట్నంలో కోటి రూపాయల విలువైన విల్లాలోని ఫ్లాట్లో ఉంటూ వేలాది మంది యువత జీవితాలను నాశనం చేసిన క్రికెట్ బుకీల గురించి,వారి వల్ల ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్యలు చేసుకున్న యువకుల గురించి 'సాక్షి'కి ఎందుకు కనబడటం లేదని వారు నిలదీశారు.

**– ఐదేళ్లు అధికారమిస్తే ఏం చేశారు ? –**

వైసీపీకి ఐదేళ్లు అధికారం ఇస్తే నియోజకవర్గంలో ఆ పార్టీ నాయకులు ఏం చేశారని ప్రశ్నించారు. నియోజకవర్గంలో రూ.14 కోట్లతో దమయ్యపర్తి మురుగు కాలువ ప్రక్షాళన, 12 కోట్లతో ఏటిగట్టు పనులు, 23 కోట్లతో కనకాయలంక కాజ్వే వద్ద వంతెన,ప్రభుత్వాసుపత్రి భవనం పూర్తి,డయాలసిస్ కేంద్రం,పూలపల్లి బీసీ కమ్యూనిటీ హాల్ భవనం,అంబేద్కర్ సామాజిక భవనం,ముస్లింల షాది ఖానా , హిందూ స్మశాన వాటిక, బొండాడ వెంకటరాజు గుప్తా, ఎన్టీఆర్ కళాక్షేత్రం, అబ్దుల్ కలాం పార్క్, చంద్రబాబు నాయుడు పార్కు, 15 కోట్లతో పట్నంలో మంచినీటి పథకం,విజ్జేశ్వరం నుంచి తాగునీటి పైపులైన్ పనులు, పంట, మురుగు కాలువల ప్రక్షాళన ఇలా ఎన్నో అభివృద్ధి పనులు చేస్తుంటే కనబడట్లేదా అని ప్రశ్నించారు.

## పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలకు గుర్తింపు

మొదటిపేజి తరువాయి

బాధ్యతఅనంత మోహన్‌పైఉందనిపేర్కొన్నారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, చిన్నంబాబు రమేష్,జిసిసి డైరెక్టర్ గొర్లెసునీత,మాజీ మండల పార్టీ అధ్యక్షులు అడబాల బాపిరాజు, ఎఎంసి వైస్ చైర్మన్ సలాది బాపిరాజు, సీతపల్లి దేవస్థానం చైర్మన్ కె.బాపన్నదొర,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,గ్రామకమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు,బూత్ అండ్ యూనిట్ ఇంచార్జిలు, క్లస్టర్ నాయకులు పాల్గొన్నారు.

## కాకినాడ పోర్టు రైల్వే స్టేషన్లలో డిఆర్ఎమ్ తనిఖీలు

మొదటిపేజి తరువాయి

ఆయన సిబ్బందికి హామీ ఇచ్చారు. పరిశుభ్రత, పోషకాహారం మరియు డిజిటల్ లాగ్‌బుక్ వ్యవస్థలలో సిబ్బంది సౌకర్యాలను మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. కష్టపడి పనిచేసే సిబ్బందికి ఆయన ప్రశంసలు తెలిపారు. కాకినాడ పోర్ట్ స్టేషన్‌లో పోర్ట్ స్టేషన్ యార్డ్, గూడ్స్ సైడింగ్‌లు మరియు ప్రైవేట్ టెర్మినల్స్‌తో ఇంటర్‌ఫేస్‌లో సరుకు రవాణా నిర్వహణ కార్యకలాపాలను విశ్లేషించారు.కాకినాడ సీపోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సమన్వయంతో యార్డ్ లేఅవుట్, షంటింగ్, వ్యాగన్లను పరిశీలించారు. కాకినాడ పోర్టు కీలకమైన సరుకు రవాణా కేంద్రమని అన్నారు. తనిఖీ సమయంలో ఆపరేటింగ్,మెకానికల్, వాణిజ్య,భద్రత మరియు భద్రతా విభాగాలకు చెందిన సీనియర్ అధికారులు డిఆర్ఎమ్‌తో పాటు పాల్గొన్నారు.

## కాకినాడ కింగ్స్ టీంకు టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఘనస్వాగతం

మొదటిపేజి తరువాయి

ఆదివారం సాయంత్రం చేరుకున్నారు. ఈ సందర్భంగా గోకవరం రోడ్డులోని కాపు కళ్యాణమండపం నందు నిర్వహించిన సమావేశంలో టీం సభ్యులను జ్యోతుల నవీన్ కుమార్ చేతుల మీదుగా శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ యువత క్రీడల్లో ప్రతిభ చాటాలని, జగ్గంపేట నియోజకవర్గం నుంచి క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాట్మెంట్ క్రీడల్లో ప్రతిభ చూపే క్రీడాకారులకు జాతీయ,రాష్ట్రస్థాయిలో ఆడేందుకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా పూర్తి స్థాయిలో ప్రోత్సాహం అందిస్తామన్నారు. క్రికెట్ కేవలం క్రీడా స్ఫూర్తితో ఆడాలే తప్ప ఏ విధమైన బెట్టింగ్లకు పాల్పడవద్దన్నారు. అనంతరం టీం కెప్టెన్ భరత్ మాట్లాడుతూ తన పూర్వీకులు జగ్గంపేట నియోజకవర్గం వీరవరం గ్రామానికి చెందిన వారిని, ఈ ప్రాంతంపై ఉన్న మక్కువతో నవీన్ అన్నను మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చామన్నారు. మా టీం సభ్యులకు వెన్నంటే ఉండి మమ్మలను ప్రోత్సహించాలని కోరారు.

## స్నేహితుల దినోత్సవం రోజున మొక్కలు నాటి వేడుకలు జరుపుకున్న మిత్రులు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ ప్రాంగణంలో ది. 03-8-2025 మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవం పురస్కరించుకుని ప్రాణస్నేహితులు ఎస్టేట్ మేనేజర్ మేడపాటి భాస్కర చంద్రారెడ్డి, జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత ఆదిత్య యూనివర్సిటీ ప్రెస్ రిలేషన్ ఆఫీసర్ తోటకూర గంగాధర్ మొక్కలు నాటి ఆదర్శంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భాస్కర చంద్రారెడ్డి మాట్లాడుతూ అందరికీ స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్నేహం అనేది ఒక అనిర్వచనీయమైన భావన అని ఒక తల్లికి పుట్టకపోయినా..పేగుబంధం కన్న మిన్నగా పెనవేసుకున్న బంధం స్నేహబంధం అని రక్తం పంచుకుని పుట్టకపోయినా.. కన్న తల్లిదండ్రుల వద్ద కూడా చెప్పలేని భావాలను, బాధలను స్నేహితుల వద్ద మాత్రమే వ్యక్తీకరిస్తామని అన్నారు. కుల, మత వర్గ భేదాలకు తావీయకుండా అందరూ స్నేహభావంతో మెలిగిన నాడు సమాజంలో ఎటువంటి స్పర్ధలకు తావుండదు అని అన్నారు. గంగాధర్ మాట్లాడుతూ భాస్కర చంద్రారెడ్డి లాంటి మిత్రుడు లభించడం తన జీవితంలో అదృష్టంగా భావిస్తాను అని అన్నారు. పుట్టిన రోజు పెళ్లి రోజు సందర్భం ఏదైనా మొక్కలు నాటడం మొక్కలు పెంచడం అలవాటు చేసుకుని పర్యావరణ పరిరక్షణ ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్యూరిటీ మేనేజర్ పి. బి.ఎస్.జె. చక్రవర్తి, అగ్రికల్చర్ సూపర్వైజర్. పి. బ్రహ్మానందరావు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటికి అదానీ స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడాని వ్యతిరేకించండి

**- విద్యుత్ భారాలు తగ్గించాలి**
**- సిపిఎం డిమాండ్**
**- ఆగస్టు 5న రమణయ్యపేట డి4 విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నాను జయప్రదం చేయండి**




**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) సిపిఎం కాకినాడ రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో రమణయ్యపేట మార్కెట్ వద్ద ఇంటికి అదానీ స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడాని వ్యతిరేకించాలని కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తిరుమల శెట్టి నాగేశ్వరరావు, వలస పాకల ఏరియా కార్యదర్శి తొట్టిపూడి రాజా సంయుక్తంగా మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలపై అనేక భారాలు మోపుతూ వచ్చిందన్నారు. ఇంటికి అదాని స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడానికి వ్యతిరేకించాలని సిపిఎం పార్టీగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. మన ఇంటి కరెంట్ మీటర్ పడవకపోయినా అదాని కంపెనీ స్మార్ట్ కరెంట్ మీటర్ తీసుకొచ్చి బిగిస్తున్నారు దీనివల్ల మూడు రెట్లు కరెంటు బిల్లు పెరుగుతుంది అన్నారు. గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంట్ చార్జీలు పెంచి 32 వేల కోట్లు భారం ప్రజలపై వేసింది అన్నారు. మేము అధికారంలోకి వస్తే చార్జీలు పెంచబోమని, తగ్గిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి నేడు కూటమి ప్రభుత్వం రెట్టింపు చార్జీలు వసూలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉండగా నారా లోకేష్ యువ గళం పాదయాత్రలో విద్యుత్ మీటర్లకు స్మార్ట్ మీటర్లు వేస్తే పగలగొట్టండి అని పిలుపు ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి ప్రభుత్వం స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించమని పిలిపించిందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలపై మరిన్ని బారాలు పడుతున్నాయి అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదాని స్మార్ట్ కరెంట్ మీటర్ బిగించడం ఆపకపోతే 2000లో జరిగినట్లు మరో విద్యుత్తు పోరాటానికి ప్రజలంతా సిద్ధం కావాలన్నారు. అదానీ స్మార్ట్ కరెంట్ మీటర్లు ఇంటికి బిగించడాన్ని ప్రజలంతా వ్యతిరేకించాలనారు. ఆగస్టు 5వ తేదీన రమణయ్యపేట డి4 సబ్ స్టేషన్ వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమంలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కాకినాడ రూరల్ మండలం నాయకులు చిట్టూరి విజయ్ కుమార్, వాసంశెట్టి సూర్యం కార్యకర్తలు నాగేంద్ర, రామకృష్ణ, శ్రీను, రాంబాబు, సురేంద్ర, ధనుష్, నూకరాజు, శ్రీను, చంద్రశేఖర్, అప్పలరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎంతో విలువైంది స్నేహబంధం

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్నేహం అనేది షరతులు లేని ఆప్యాయతలతో గుర్తించబడిన చాలా స్వచ్ఛమైన సంబంధమని దీనికి ప్రపంచంలో ఎంతో విలువ అని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక బోటు క్లబ్ ఉద్యానవనంలో వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్నేహితుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ప్రతి ఏటా ఆగస్టు మొదటి ఆదివారం జాతీయ స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటామని అన్నారు. మారుతున్న ఆధునిక కాలంలో కష్టసుఖాలలో పాలుపంచుకునేది స్నేహితులని అన్నారు. మన కుటుంబాన్ని మనం ఎంచుకోలేం కానీ స్నేహితులను మాత్రం ఎంచుకోగలమని అన్నారు. అపరిచితులుగా మొదలైన స్నేహితుడు ఆత్మీయుడిగా మారిపోతారని అన్నారు. ఎంతోమంది స్నేహితులను ప్రాణం కన్నా మిన్నగా జీవిస్తారని అన్నారు. స్నేహితులు లేని జీవితాన్ని ఊహించలేము అని అన్నారు. స్నేహానికి జాతి, మత, వయసు, కులం, లింగ వివక్షత లేదని అన్నారు. మంచి స్నేహితులను కలిగి ఉండడం ఒక అదృష్టమని డాక్టర్ అడ్డాల తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ సంఘ



అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, సూర్యనారాయణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశక్తి కార్యక్రమం పాఠశాలల్లో స్వచ్ఛందం చేయాలి



**- యూటీఎఫ్ మధ్యంతర కౌన్సిల్ డిమాండ్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక యూటీఎఫ్ హోమ్ నందు యూటీఎఫ్ కాకినాడ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు సీహెచ్.సూరిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి టి.రవిచక్రవర్తి ప్రసంగిస్తూ ఉన్నత పాఠశాలల్లో విద్యాశక్తి కార్యక్రమం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకూ నిర్వహించడం వలన విద్యార్థులకు ఎంత మాత్రం ఉపయోగంగా లేదని, ఆ కార్యక్రమాన్ని స్వచ్ఛందంగా నిర్వహించేలా ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే హోమ్ వర్క్, నోట్స్ కరెక్షన్, ప్రిపరేషన్, ఆన్లైన్ వర్క్‌లకు టైమ్ టేబుల్ నందు పీరియడ్లు కేటాయించాలన్నారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు కె.సత్తిరాజు మాట్లాడుతూ యూటీఎఫ్ ఒక క్రమశిక్షణ కలిగిన సంఘం అని, కార్యకర్తలు సమాజంలో ఉన్న మిగిలిన వర్గాల అభివృద్ధికి కూడా కృషి చేయాలని పిలుపు ఇచ్చారు. ఐ.ప్రసాదరావు, టి.అన్నారాము ప్రసంగించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వి.వి.నగేష్ యూటీఎఫ్6నెలల కృషి రిపోర్ట్ ప్రవేశపెట్టారు. 25 మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండల శాఖల రిపోర్ట్ అందజేశారు. ఈ సమావేశములో యూటీఎఫ్ జిల్లా సహాధ్యక్షురాలు బి.నాగమణి, సహాధ్యక్షుడు వి.వి.రమణ, గౌరవ అధ్యక్షులు ఎం.వి.సాయిరాం, జిల్లా కార్యదర్శులు కె.పెద్దరాజు, పి.వి.వి. సత్యనారాయణ, ఎస్. వీరబాబు, ఏ.సీతారామరాజు, డి.కనక దుర్గా దేవి, పి.గిరిధర్ గోపాలరావు, పి.రాజబాబు, రాష్ట్ర కౌన్సిలర్లు కె.రాంబాబు, ఎస్.శ్రీరాములు, సీహెచ్.వి.రమణ, వివిధ మండల పట్టణ శాఖల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఆడిట్ కమిటీ మెంబెర్స్, కుటుంబ సంక్షేమ సంఘం డైరెక్టర్స్, జిల్లా కౌన్సిలర్లు, మండల పట్టణ శాఖల ఆఫీస్ బేరర్లు పాల్గొన్నారు.

# గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో 'చదవటం మాకిష్టం' కార్యక్రమం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలోని కాకినాడ వివేకానంద పార్కులో గల గాంధీనగర్ శాఖ గ్రంథాలయంలో ఆదివారం నాడు లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాస రావు ఆధ్వర్యంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పాఠశాల విద్యార్థిని విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించుటకు గత 128 వారాలుగా ప్రతి ఆదివారం పాఠశాల విద్యార్థులకు గాంధీనగర్ శాఖా గ్రంథాలయంలో చదవటం మాకిష్టం కార్యక్రమం నిర్వహించడం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు పాఠశాల విద్యార్థులతో నీతి కథలు చదివించడం, చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆలీబాబా 40 దొంగలు, బొమ్మల రామాయణం పుస్తకములను చదవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ శాండల్ శక్తితో సంతూర్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** సంతూర్ రాయల్ విప్రో వినియోగదారుల సంరక్షణ, కాంతి అనేది ఒక ప్రీమియం సంతూర్ పోర్ట్‌ఫోలియో కిందకి వస్తుంది. అది కొత్త ట్రిపుల్ సాన్డిల్ ప్యాక్‌ని పరిచయం చేస్తూ దాని చర్మ సంరక్షణ రేంజ్‌ని విస్తరించింది. ఈ లాంచ్‌ని మీనాక్షి చౌదరీ అనే నటి టీవీ కమర్షియల్ ద్వారా మద్దతుగా కనిపిస్తుంది. ఈ కొత్త ఆఫర్ మూడు ఉత్పత్తులు అయిన సోప్, శాండిల్ వుడ్ ఫేస్ ప్యాక్, శాండిల్ ఫేస్‌క్రీంని ఒక దెగ్గరకి చేరుస్తుంది, మూడు దశల చర్మ సంరక్షణలో భాగంగా మెరుగైన పనితీరుని అందిస్తూ చర్మ సౌందర్యాన్ని పెంచుతూ నల్ల మచ్చలను తగ్గిస్తుంది. ఎం.ఎస్. పరిశోధన క్లినిక్ నిర్వహించిన క్లినికల్ అధ్యయనం ప్రకారం ఒక వారంరోజుల వాడుక తరువాత మెరుగైన మెరుగుదల చూశామని అని రెజిమెన్ వివరించారు. టాన్ తగ్గడం మాత్రమే కాకుండా నాలుగో వారంలో నల్ల మచ్చలు కుడా తగ్గి మంచి కాంతిని గమనించారు. ఈ ఫార్ములాని డెర్మటాలజీ ప్రకారం టెస్ట్ చేశారు. ఇది అన్ని రకాల చర్మాలవారికి సరిపోతుంది.

# పర్యావరణ పరిరక్షణకు మహిళలు నడుము బిగించాలి

**- లయన్స్ పాస్ట్ గవర్నర్ డా. బాదం బాలకృష్ణ**
**- రాజమండ్రి లైన్స్ మల్టిపుల్ ట్రైనింగ్ సెంటర్‌కు సఖి లైన్స్ క్లబ్ ట్రెజరర్ మంగా కాశీ అన్నపూర్ణ 30,000 విరాళం**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ శ్రీరామ్ నగర్‌లోగల అంబేద్కర్ కమ్యూనిటి హాల్లో లయన్స్ క్లబ్ సఖి ఆధ్వర్యంలో ఎన్వీరాన్మెంటల్ కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ సఖీ అడ్మిన్ నూలు నాగలక్ష్మి అధ్యక్షత హించగా పాస్ట్ గరవ్నర్ డా.బాదం బాలకృష్ణ ముఖ్యఅతిధిగాను రీజనల్ చైర్మన్ దేవత పుత్రరావు విశిష్ట అతిధిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలచే పాలీధిన్ బ్యాగ్లు ఉపయోగించమని ప్రతిజ్ఞ చేసారు. బాలకృష్ణ మాట్లాడుతూ.. మార్కెట్కుఇతర అవసరాలకు తప్పనిసరిగా క్లాత్ బ్యాగ్స్ వినియోగించాలని పిలుపునిచ్చారు. అనంతరం అతిధులు చేతుల మీదుగా అన్నపూర్ణ స్పాన్సర్ చేసిన క్లాత్ బ్యాగ్‌ను డ్వాక్రా మహిళలకు పంపిణీ చేశారు. అదేవిదంగా సఖి క్లబ్ ట్రేజరర్ మంగా కాశీ అన్నపూర్ణ రాజమండ్రిలో నిర్మిస్తున్న లైన్స్ మల్టీపుల్ టైనింగ్ సెంటరు 30 వేల రూపాయల విరాళం చెక్కును డా.బాలకృష్ణకు అందించారు. ఈ సందర్బంగా చక్కటి కార్యక్రమం నిర్వహించిన సఖి లైన్స్ క్లబ్ సభ్యురాలను బాలకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ సభ్యులు జి.ఎం.టి. పద్మతులసీ, డి.సి. రత్నమాల, క్లబ్ ప్రెసిడెంట్ సునీత, సెక్రటరీ సావిత్రి, ట్రెజరర్ రమణమ్మ, పద్మ, బాదం కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణకు మార్గదర్శకాల విడుదల




**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జి.ఒ.ఎం.ఎస్ నెం. 134, తేది: 26.07.2025 ద్వారా గతములో జి.ఒ.ఎం.ఎస్ నెం.10, తేది: 08.01.2020 నందు జారీ చేయబడిన ఆంధ్రప్రదేశ్ అనధికార లే-అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ నియమాలు, 2020కి కొన్ని సవరణలు చేయబడినది. తేది:30.06.2025 లోపు రిజిష్టర్ కాబడిన అనధికార లే-అవుట్లు / ప్లాట్లు అర్హత కలిగినవిగా సవరిస్తూ జి.ఒ.ఎం.ఎస్ నెం. 134, తేది: 26.07.2025 జారీ చేసిన నాటి నుండి 90 రోజుల (తేది:24.10.2025) లోపు క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసికొనవలసినదిగా మార్గదర్శకాలను విడుదల చేయడమైనది.

కావున, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, కాకినాడ పరిధిలో, పైన తెలిపిన అర్హత కలిగిన అనధికార లే-అవుట్ల యాజమనులందరూ / అనధికార లే-అవుట్లలో ప్లాట్లను కొనుగోలు చేసిన యాజమానులందరూ, తమ అనధికార లే-అవుట్లు / ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ఎల్.ఆర్.ఎస్. పోర్టల్ (https://dtcp.ap.gov.in/LRS/) నందు నేరుగా సిటిజన్ లాగిన్ నుండి లేదా కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, కాకినాడ నందు లైసెన్స్ పొందిన ఎల్.టి.పి. ల ద్వారా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకొనవలసినదిగా తెలియచేయడమైనది. క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసికొన్నవారు ఓపెన్ స్పేస్ చార్జీలపై 50% రాయితీ పొందుతారు మరియు 45 రోజుల (తేది:19.09.2025) లోపు మొత్తం ఫీజు చెల్లిస్తే, పెనాల్టీ చార్జీలపై 5% తగ్గింపును పొందుతారు. అంతేకాకుండా, 4,000 చదరపు మీటర్ల లోపు విస్తీర్ణం గల వ్యక్తిగత స్థలాలు ప్రభుత్వ రహదారి / ఇప్పటికే ఉన్న రహదారి సదుపాయం కలిగి, అనధికార లే-అవుట్లలో భాగం కానట్లయితే, వాటిని కూడా క్రమబద్ధీకరించుకొనుటకు అవకాశం కలదు మరియు పైన తెలిపిన రాయితీలను పొందవచ్చు.పైన తెలిపిన విధముగా అనధికార లే-అవుట్లు / ప్లాట్లను క్రమబద్ధీకరించుకొనక పోయిన యెడల, అటువంటి అనధికార లే-అవుట్లు / ప్లాట్లు నిరంతర నేరంగా పరిగణించబడతాయి మరియు చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. సదరు అనధికార లే-అవుట్లు / ప్లాట్లకు విద్యుత్, త్రాగు నీటి సరఫరా, డ్రైనేజీ మొదలగు వసతులు కల్పించడవు మరియు భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు. అంతేకాక, సదరు అనధికార లే-అవుట్లు / ప్లాట్లు రిజిస్ట్రేషన్ శాఖ యొక్క నిషేదిత ఆస్తుల జాబితాలో నమోదు చేయబడతాయి మరియు అమ్మకం / కొనుగోలు లేదా ఇతర లావాదేవీలు జరపడం సాధ్యపడదు.

కావున, కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, కాకినాడ పరిధిలోని అర్హత కలిగిన అనధికార లే-అవుట్లు / ప్లాట్ల యజమానులందరూ, తేది:24.10.2025లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని, మీ యొక్క అనధికార లే-అవుట్లు / ప్లాట్ల క్రమబద్ధీకరణకై ప్రభుత్వమువారు కల్పించిన సదావకాశాన్ని మరియు రాయితీలను సద్వినియోగించ్చుకొని, ప్రణాళికాబద్ధమైన ప్రగతికి సహకరించవల సినదిగా కోరడమైనది. ఏమైనా సందేహములు / సమాచారము నిమిత్తము హెల్ప్ డెస్క్ నెం.85004 79756, 9676835871 (లేదా) కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ, కాకినాడ కార్యాలయన్ని పని వేళల యందు సంప్రదించవలసినదిగా తెలియచేయడమైనది.

# యధావిధిగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఆగస్టు 4 వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి అదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలేని అర్జిదారులు, వారి యొక్క అర్జీలను మీకోసం.ఎపి.జివోవి.ఇన్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీల నమోదు, వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# బిడ్డను కాపాడబోయి..
# అగ్ని ప్రమాదంలో తల్లీ కూతురు దుర్మరణం







**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** బిడ్డను కాపాడుకోబోయిన ఒక తల్లి కూతురితో సహా అగ్ని ప్రమాదంలో చిక్కుకుని మృతి చెందిన విషాద సంఘటన ఏజెన్సీ ప్రాంతంలో జరిగింది. రంపచోడవరం మండలం నిమ్మలపాలెం గ్రామంలో జరిగిన ఈ ఘటన పలువురిని కలిచివేసింది. నిమ్మలపాలెం గ్రామానికి చెందిన గాయత్రి అనే మహిళ ఆమె కూతురు సాయి పల్లవి అగ్నిప్రమాదంలో మృతి చెందారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా వారి తాటాకిల్లు అగ్ని ప్రమాదానికి గురి కావడంతో ఆ మంటల్లో చిక్కుకున్న తల్లి కూతురు తీవ్ర గాయాల పాలయ్యారు. కొన్ని రోజులుగా సాయి పల్లవి జ్వరంతో ఇంట్లోనే ఉండడంతో టీవీ చూస్తూ ఉండగా తల్లి గాయత్రి బయటకు వెళ్లినట్టు స్థానికులు తెలిపారు. టీవీ చూస్తూ సాయి పల్లవి నిద్రపోగా, ఈలోగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి తాటాకిల్లు అంటుకోవడంతో భయంతో సాయి పల్లవి కేకలు వేయడంతో బయట నుండి వచ్చిన తల్లి గాయత్రి బిడ్డను రక్షించుకునేందుకు ఇంటి లోపలికి వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్నారు. స్థానికులు మంటలు అదుపు చేసి అప్పటికే గాయాలపాలైన తల్లి కూతురును రంపచోడవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

స్థానికంగా ప్రథమ చికిత్స అనంతరం రాజమండ్రి రిఫర్ చేసారు. అయితే మార్గం మధ్యలోనే వారు మృతి చెందినట్లు సమాచారం అందింది. రాజమండ్రిలో పోస్టుమార్టం అనం తరం మృతదేహాలను వారి స్వగ్రామం నిమ్మలపాలెం తరలించారు. సంఘటనా స్థలాన్ని రంపచోడవరం సిఐ సన్యాసినాయుడు, ఎస్సై వెంకట్రావు సందర్శించారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు.

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా సానా సతీష్ బాబు నామినేషన్ దాఖలు



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఈ నెల 16వ తేదీన జరగనున్న ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ 2025-2028 ఎన్నికలకు సంబంధించి నామి నేషన్ల ప్రక్రియ మొదలైంది. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా రాజ్యసభ సభ్యులు, సానా సతీష్ బాబు ఆదివారం మంగళగిరిలోని క్రికెట్ స్టేడియంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి చాంబర్లో తన నామినేషన్ను దాఖలు చేసారు. తన అభిమానులు, స్నేహితులతో కలిసి సానా సతీష్ బాబు తరలివెళ్ళి నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి నిమ్మగడ్డ రమేష్ కుమార్కు సమర్పించారు.

## కానిస్టేబుల్గా ఎంపికైన మాధవ్



**ఆత్రేయపురం,మేజర్న్యూస్ :** మండలంలోని వద్దిపర్రు గ్రామానికి చెందిన ఇసుక పట్ల మాధవ్ ఇటీవల వెలువడిన కానిస్టేబుల్ నియామకల్లో ఎంపిక కావడం పట్ల ఆ గ్రామంలోని యువత హర్షం వ్యక్తం చేశారు. మాధవ్ డిగ్రీ వరకు చదివి 2019 నుంచి అనేక పరీక్షలు రాసినప్పటికిని పట్టు విడవకుండా పోలీస్ అవ్వాలనే ఉద్దేశంతో కృషిచేసి ఫలితం సాధించాడు. ప్రభుత్వ ఉద్యోగం సాధించాలని తపనతో ముందుకెళ్లిన ఆ యువకుడిని ఆదర్శంగా తీసుకొని మరికొంతమంది ముందుకు వెళ్తామని స్నేహితులు పేర్కొన్నారు. స్నేహితుల దినోత్సవం రోజున ఆ యువకుడిని వారు అభినందిస్తూ గ్రామంలోని యువతకు రోల్ మోడల్గా నిలుస్తాడని పేర్కొన్నారు.

## జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కృష్ణ



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా కలింకోట కృష్ణను జిల్లా జూనియర్ జూనియర్ కళాశాల లెక్చరర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా లెక్చరర్స్ సమావేశమై అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీల లెక్చరర్స్ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చరర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు కలింకోట కృష్ణ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల లెక్చలర్ సమస్యలు పరిష్కరించి, అదే విధంగా అందరికి అందుబాటులో ఉండి సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఏ సమస్య అయినా తన దృష్టికి వస్తే వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా అసోసియేషన్ డివిజన్ ప్రెసిడెంట్గా రవి, కార్యదర్శిగా జి ఈశ్వర కృప, కోశాధికారిగా యన్. సాయి రమణ ను ఎన్నుకొన్నారు. అదేవిధంగా అబ్జర్వర్గా యన్.ఏ.వి.ఆదిత్య, డాక్టర్ మురళి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# 5న జరిగే ధర్నాలను జయప్రదం చేయండి

**– సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపు**




**సామర్లకోట, మేజర్ న్యూస్ :** విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు వివిధ ప్రజా సంఘాల ప్రజా వేదిక నాయకత్వంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ఈనెల ఐదున జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు.

ఆదివారం ఉదయం సామర్లకోటలో బస్టాండ్ రైల్వే స్టేషన్ మెయిన్ రోడ్ మీదుగా ప్రజలను కలిసి కరపత్రాలు పంపిణీ చేశారు ఐదున జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మధు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం తొమ్మిది సార్లు కరెంటు చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపిందని, ఆనాడు చంద్రబాబు నాయుడు ఇక నుండి ఈ బాధలు ఉండదని మేము అధికారులకు వస్తే చార్జీలు పెంచబోమని తగ్గిస్తామని ఎన్నికల ప్రణాళికల హామీలు ఇచ్చి నేడు ఆ హామీని విస్మరించడం దారుణం అన్నారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని లోకేష్ ఆనాడు పిలిపిచ్చారని, నేడు అదే స్మార్ట్‌మీటర్లు ఇంటింటికి బిగిస్తున్నారని, లోకేష్ ప్రజలను నమ్మకద్రోహం చేశారని మధు విమర్శించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి పాలకులు పూనుకుంటున్నారని, ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని, ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు విధానం మార్పు అని, విద్యుత్ పంపిణీ ప్రైవేటుకరణకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగమని మధు పేర్కొన్నారు.

ఈ మేటర్ ఖర్చు సింగల్ ఫేస్‌కు 9,000; త్రీ ఫ్లస్‌కి 17,000 93 నెలల్లో వాయిదా పద్ధతిలో జనం నుండే వసూలు చేస్తారని, తర్వాత మళ్లీ మీటర్ మార్చుకోవాల్సింది మళ్లీ డబ్బు కట్టాల్సిందే, గంట గంటకు రీడింగ్ తీస్తారని, పగలు కంటే రాత్రి వాడిన కరెంటుకు అధిక బిల్లులు వేస్తారని, వేసవికాలంలో ఎక్కువ రేట్లు వసూలు చేస్తారని, ఈ స్మార్ట్‌మీటర్లతో ప్రజలు పారిపోవాల్సిందేనని ఆయన తెలిపారు. అదాని స్మార్ట్ మీటర్లు ఆపేవరకు, పెట్టిన మీటర్లు తొలగించే వరకు, ట్రూ ఆఫ్ చార్జీలు విధానాన్ని తొలగించే వరకు, అదనపు భారాలు తగ్గించేవరకు ఈ దశలవారి పోరాటం చేస్తామని, ఆగస్టు 5వ తేదీన విద్యుత్ ప్రభుత్వ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలతో సంతకాలతో వినతి పత్రాలతో ప్రజలు తరలి రావాలని మధు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కే.బోడకొండ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీ.సత్యనారాయణ, ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మండగల రమణ అర్జున్ రావు, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు, కౌన్సిలర్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి వెంకన్న పవిత్రోత్సవాలు






ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం నుండి బుధవారం వరకు మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్‌రావు తెలిపారు. 4న ఉదయం ఋత్వికులు దీక్షాధారణ, అకల్మష హెూమం నిర్వహిస్తారు. సాయంత్రం అంకురార్పణ పవిత్ర ప్రతిష్ట, 5న ఉదయం అష్ట కలశ స్థాపన, మహా శాంతి హెూమం నిర్వహిస్తారు. సాయంత్రం పవిత్ర ఆరోపణ జరుగుతుంది. 6న ఉదయం పవిత్ర విసర్జన, పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమాలకు వేలాది మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి తగ్గ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినుల స్వచ్ఛంధ రక్తదానం





కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక సాంబమూర్తినగర్‌లో గల ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలలకు చెందిన 50 మంది వరకు విద్యార్థినులు, వాలంటీర్లు రక్తదానం చేశారు అని కళాశాల ప్రిన్సిపాల్ కె. కరుణ తెలిపారు. శ్రీయువసేన బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజర్ బి.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ది.03-08-2025న 12వ వార్షికోత్సవం సందర్భంగా సూర్యకళామందిర్ నందు మెగా బ్లడ్ డోనేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య మహిళ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆదిత్య డిగ్రీ మరియు పి.జీ కళాశాలల అకడమిక్ డైరక్టర్ డా॥ బి.యి.వి.ఎల్. నాయుడు మాట్లాడుతూ ప్రతిఒక్కరు వారి యొక్క రక్త గ్రూపు మీద అవగాహన కలిగి ఉండాలని, మారుతున్న వాతావరణం దృష్ట్యా ఎదురవుతున్న ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవడంలో ఒక్కొకసారి రక్తం కీలక పాత్ర పోషిస్తుందని, అటువంటి అత్యవసర పరిస్థితులలో ఇటువంటి బ్లడ్ బ్యాంకుల నుంచి రక్తాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఆదిత్య మహిళ కళాశాల ప్రిన్సిపాల్ కె.కరుణ మాట్లాడుతూ తలసేమియా, డయాలసిస్ వంటి వ్యాధులను ఎదుర్కోవడానికి రక్తం అవసరం అవుతుందని అన్నారు. అత్యవసర పరిస్థితులలో రక్తదాతల గురించి ప్రయత్నించ కుండా ఈ బ్లడ్ బ్యాంకు ద్వారా అత్యవసర పరిస్థితులలో రక్తాన్ని పొందవచ్చు అని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తి రక్తదానం యొక్క అవశక్యతను తెలుసుకోవాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పంతం సందీప్, యమ్.ఎల్.ఎ వనమాడి కొండబాబు, మాజీ యమ్ఎల్ఏ వంగా గీతా తదితరులు పాల్గొన్నారు అని తెలిపారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.నాగ శ్రీకాంత్ మాట్లాడుతూ రక్తం తయారు చేయలేనిది అని, ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన యువసేన ఫౌండర్ సతీష్ కుమార్‌ని, ఈ కార్యక్రమములో పొల్గొన్న ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్స్ పి.సురేఖ దేవి, ఫిజికల్ డైరెక్టర్ యన్.సత్యవతి, వాలంటీర్లను మరియు విద్యార్థినులను అభినందించారు.

## కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ జర్నలిస్టులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన నయన వైద్యులు

**– జర్నలిస్టులు సంక్షేమం అభివృద్ధి ప్రెస్ క్లబ్ ధ్యేయం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ సభ్యులు వారి కుటుంబ సభ్యులకు నయన హాస్పిటల్ లో ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించడం జరిగిందని కాకినాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రెడ్డిపల్లి రాజేష్, కార్యదర్శి డి.మోహన్ వెల్లడించారు. తమ క్లబ్ సభ్యులకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఆదివారం నయన కంటి హాస్పిటల్ ఆవరణలో డాక్టర్ రావుల శ్రీరామ్ పర్యవేక్షణలో డాక్టర్ రావుల మెహర్ తేజ్, డాక్టర్ ఆర్. రమ్య, డాక్టర్ కార్తీక్, వారి బృందంతో కలిసి జర్నలిస్టులకు మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మంది పైగా జర్నలిస్టులకు, వారి కుటుంబ సభ్యులకు వివిధ రకాలు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు అవసరమైన కళ్ళజోళ్ళు, శస్త్ర చికిత్సలు సూచించారు. శస్త్ర చికిత్స అవసరమైన వారికి విహెచ్ఎస్ ద్వారా తన ఆసుపత్రిలో ఆపరేషన్ నిర్వహిస్తామని అలాగే ఎవరూ కూడా కంటి విషయంలో నిర్లక్ష్యం చేయొద్దని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుంటూ తగు జాగ్రత్త తీసుకుని తమ చూపులు కాపాడుకుంటూ ఇదే విషయం పదిమందికి తెలియజేసి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సమ సమాజం కోసం నిరంతరం శ్రమించే పాత్రికేయులు వారి కుటుంబ సభ్యులకు తమ ఆసుపత్రి నందు కంటి వైద్య పరీక్షలు నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని, భవిష్యత్తులో కూడా వారికి తమ హాస్పిటల్‌లో సేవలు అందిస్తామని డాక్టర్ రావుల శ్రీరామ్ మీడియా ద్వారా తెలియజేశారు. డాక్టర్ రమ్య, మెహర్ తేజ్ మాట్లాడుతూ జర్నలిస్టు మిత్రులు వారి వారి పనివతుల్లో తమ ఆరోగ్యం పట్టించుకోవడం మర్చిపోతారని కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వారి గురించి వారు కుటుంబ సభ్యుల గురించి కూడా జాగ్రత్తలు వహించాలని తెలిపారు.

జర్నలిస్టులకు క్యాంపు నిర్వహించిన డాక్టర్లను కాకినాడ సిటీ ప్రెస్ క్లబ్ తరఫున అధ్యక్షుడు ఆర్.రాజేష్, కార్యదర్శి డి.మోహన్, ట్రెజరర్ చైతన్య, షేక్ చిష్టి, ఆకెళ్ళ శ్రీనివాస్, గుండు శ్రీనివాస్, అంజి బాబు, యస్.శివన్నారాయణ రెడ్డి, కొమ్మిరెడ్డి శ్రీధర్, రాందాస్, హసన్, మంగ వెంకటశివ రామకృష్ణ, సతీష్, బన్నీ, సురేష్ తదితరులు క్యాంపు నిర్వహించిన డాక్టర్లను, సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మాతరాజు, సుబ్రమణ్యం, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహిని కేశవ స్వామి అన్నదాన పథకానికి విరాళాలు




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్య అన్నదాన పథకానికి ఆదివారం ఆకివీడుకు చెందిన సమయమంతుల నాగవేంకట శ్రీనివాస్ రూ.25,116లు; సమయమంతుల రాజమేధా శౌరి రూ.10,116లు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేషవస్త్రంతో సత్కరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి స్వామివారి చిత్రపటం అందించారు.

# అలనాటి జ్ఞాపకాలు ఎన్నెన్నో..

- 42 సంవత్సరాల తర్వాత కలిసిన వేళ
- పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** 1983 టెన్త్ క్లాస్ బ్యాచ్ కు సంబంధించిన సామర్లకోట గవర్నమెంట్ హై స్కూల్ పూర్వ విద్యార్థులందరు 42 సంవత్సరాల తర్వాత సీనియర్ టీనేజర్స్ గ్రూప్ గా ఏర్పడి ఆదివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శ్రీ భీమేశ్వర లయన్స్ క్లబ్ డైరెక్టర్ మరియు సీనియర్ టీనేజర్ గ్రూప్ అడ్మిన్ బుర్రే కృష్ణమోహన్ ఆధ్వర్యంలో మంచి ఆహ్లాద వాతావరణంలో ఆనందోత్సహాల మధ్య ఈ కార్యక్రమం జరిగింది. స్థానిక నీ లమ్మ చెరువు వద్ద గల లయిన్స్ క్లబ్ భవనంలో ఈ వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమంలో చిన్ననాటి స్నేహాలు, అనుబంధాలను పూర్వ విద్యార్థులందరూ ఒకరితో ఒకరు పంచుకుని ఆ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ స్నేహానికి కులం లేదని, స్నేహానికి మతం లేదని, స్నేహానికి హెూదా లేదని, స్నేహం వజ్రం కంటే ఎంతో విలువైనదని పేర్కొన్నారు. అలాగే సీనియర్ టీనేజర్ గ్రూప్ అడ్మిన్ బుర్రే కృష్ణమోహన్ మాట్లాడుతూ భవిష్యత్తులో గ్రూపు సభ్యుల సంక్షేమం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. అలాగే సమాజంలో నిరుపేదలను గుర్తించి వారి సంక్షేమం కోసం పూర్వ విద్యార్థులందరూ కలిసి కృషి చేయుటకు ప్రణాళికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి మరియు ప్రముఖ కవి వద్దిపర్తి రామకృష్ణను మరియు పూర్వ విద్యార్థి సినిమా, సీరియల్ యాక్టర్ అండ్ డాక్టర్ తాడిమళ్ల యువరాజును ఘనంగా సన్మానించారు.

అలాగే నూతన శ్రీ భీమేశ్వర లైన్స్ క్లబ్ అధ్యక్షులు అమలకంటి శ్రీనివాసరావును ఘనంగా సత్కరించారు. సినీ ఆర్కెస్ట్రా గాయకులు గిడుతూరి శ్రీనివాసు ఆహ్లాదకరంగా గీతాలాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఆర్ ఎలక్ట్రానిక్స్ అధినేత సలీం గొల్లవిల్లి సూర్యనారాయణ లంకా సన్యాసిరావు తణుకు నరేష్ పె మ్మాడి వీరభద్రవర్మ కొత్తపల్లి రవికుమార్ గోలి సత్తిరాజు ఆగంటి లక్ష్మీనారాయణ అత్తిలి ప్రసాదు దేశెట్టి శ్రీను పిడుగు పాపారావు వాసంశెట్టి రామారావు అధిక సంఖ్యలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆదిత్య డిగ్రీ కళాశాలలో మైత్రి దినోత్సవ వేడుకలు

- సాంస్కృతిక కార్యక్రమాలు, కవితలతో అలరించిన విద్యార్థులు
- మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపిన విద్యార్థులు




**కాకినాడ, మేజర్న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మైత్రి దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలలో మైత్రి దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. బృందనాట్యాలు కవితల పోటీలు జరిగాయి. చక్కని ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి టి తేజేశ్వర రావు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో క్యాంపస్ ఇంచార్జ్ ఎన్ మూర్తి మొక్కలు నాటి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులు కేక్కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ఎస్ విద్యార్థులు మాట్లాడుతూ ప్రతి ఆదివారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సేవా మిత్రులుగా మారినందుకు మారే అవకాశం కల్పించినందుకు అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ఎస్ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు, డి అశ్విని మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# సేవలు ఆమోఘం.. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ



- డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు)

**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు దేవదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో ఆషాఢ మాస జాతర మహెూత్సవాలు గత 37 రోజుల పాటు అత్యంత వైభవంగా నిర్వహించడం ఎంతో విశేషమని, అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్సవ కమిటి సభ్యులు సహకారంతో ఈ జాతర మహెూత్సవాలలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా విధుల నిర్వహణలో ఎంతో ఉత్తమ ప్రతిభ కనబరిచారని, డిసిసిబి ఛైర్మన్ మరియు జనసేన జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు అన్నారు. ఆదివారం దేవస్థానం నందు జనసేన పట్టణాధ్యక్షులు పొలమరశెట్టి సత్తిబాబు ఆధ్వర్యంలో దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మిని డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధుల నిర్వహణలో ఎటువంటి అలసత్వం వహించకుండా మరిడమ్మ అమ్మవారి ఆషాఢ జాతర మహెూత్సవాలు నిర్వహించడంతో పాటు అధికారుల సహకారంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేయడం, అలాగే సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు త్రాగునీరు, చిన్నపిల్లలకు పాలు, దేవస్థానం మరియు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఆమె ఎంతో చాకచక్యంగా విధులు నిర్వహించారని, డిసిసిబి ఛైర్మన్ కొనియాడారు. అనంతరం పలువురు ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి సభ్యులు, జనసేన నాయకులు, వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది వెంకట రమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ' నిర్వహణ

- ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్లోని 11 మండలాల పరిధిలో గల ప్రజలు ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా తెలిపారు.

# మెగా రక్తదాన శిబిరంలో పాల్గొన్న ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు



**కాకినాడ, మేజర్న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం విద్యార్థులు రక్తదానం చేసినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలఅకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్.నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాలకు చెందిన పది మంది మహిళా విద్యార్థులు రక్తదానం చేశారు. శ్రీ యువసేన వార్షికోత్సవం సందర్భంగా సూర్య కళామందిర్ లో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు ఆదేశాల మేరకు ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రక్తదానం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. రక్తదానం ఒక ఆరోగ్యకరమైన అలవాటు అని ప్రతి ఒక్కరు రక్తదానం చేయడం మంచిదని డాక్టర్ నాయుడు అన్నారు. రక్తదానం చేసిన వాలంటీర్లను డైరెక్టర్ నాయుడు, శ్రీ యువసేన సతీష్, రోటరీ సభ్యులు చిరంజీవి రెడ్డి, డాక్టర్ కామరాజు అభినందించారు. రక్తదాతలను ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సత్య నారాయణ, క్యాంపస్ ఇన్చార్జి మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని అభినందించారు.

# పొంచివున్న ప్రమాదం

- పట్టించుకోని పంచాయతీ అధికారులు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో గల సప్టా ఆధ్వన స్థితిలో వుంది. ఆ సప్టా గురించి ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు స్పందించండి అనీ ఎన్నిసార్లు మోరపెట్టుకున్న స్పందించడం లేదని పంచాయతీ స్థానికులు వాపోతున్నారు. 15 సంవత్సరాలు క్రితం వేసిన సప్టా నిర్మాణం తాత్కాలికంగా నిర్మిస్తే ఆ సప్టా పూర్తిగా వంగి ప్రమాదంగా తయారైందని స్థానికులు వాపోతున్నారు. వర్షాలు వల్ల ఆ చుట్టూ ప్రక్కల పుడుకుపోయి మురికి నీరు నిల్వ ఉండి వర్షా కాలంలో వ్యాధులు వచ్చే అవకాశం ఉందనీ, చిన్న పిల్లలు ఆదమరచి అందులో దిగితే ప్రాణాలు కూడ పోయే అవకాశం ఉందనీ, మురికి నీరు నిల్వ ఉండటంతో వర్షాకాలంలో దోమలు చేరి, చుట్టూ ప్రక్కల జనంగానికి డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్య మొదలైన వ్యాధులు వచ్చే అవకాశం వుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్కడ నీటిగుంతలో ఆటాడుకునే చిన్న పిల్లలు మరియు వృద్ధులు అందులో పడే అవకాశం ఉందని, ఇట్టి సమస్యలు ఎన్నిసార్లు పంచాయతీ అధికారులకు చెప్పిన కనీసం స్పందించడం లేదని, అధికారులు వెంటనే స్పందించకపోతే ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.